
నూతన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
ది. 17-1-2024 బుధవారం
ఉదయం 11గంటలకు
గౌ॥ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
పార్లమెంటు సభ్యులు, నరసరావుపేట
డా॥ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు
శాసనసభ్యులు, నరసరావుపేట
శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు
శాసనసభ్యులు, వినుకొండ
శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు
మాజీ మంత్రివర్యులు
శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు
సంగం డెయిరీ చైర్మన్
గౌ॥ జి.సి. జనార్ధన్ రెడ్డి గారు
మాజీ శాసనసభ్యులు, బనగానపల్లి
గౌ॥ జి.వి. ఆంజనేయులు గారు
మాజీ శాసనసభ్యులు, వినుకొండ
డా॥ నలబోతు వెంకటరావు గారు
డైరెక్టర్ : మద్రాసు ఫెర్టిలైజర్స్
డా॥ చదలవాడ అరవిందబాబు గారు
టిడిపి నరసరావుపేట ఇన్‌ఛార్జ్
K-RIDGE INTERNATIONAL SCHOOL
THE KRISHNAVENI GROUP
K-RIDGE INTERNATIONAL SCHOOL
Bridge to Academic Excellence
Oppsite Sai Baba Temple, Guntur Road,
Jonnalagadda, NARASARAOPET, Palnadu Dist-522601
కృష్ణవేణి గ్రూపు డైరెక్టర్ల సారధ్యంలో అంతర్జాతీయ స్థాయి
ప్రమాణాలతో, అధునాతన బోధనా పద్ధతులతో, అత్యుత్తమ బోధనా
సిబ్బందితో నెలకొల్పిన కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్
నేడు ప్రారంభించబడుచున్న శుభసందర్భంగా యాజమాన్యానికి
మరియు డా॥ నాగోతు రంజిత్ కుమార్ గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు
భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి
ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా
విచ్చేయుచున్న భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి
గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారికి
మరియు అతిరధ మహారధులకు స్వాగతం - సుస్వాగతం
SAI TIRUMALA NVR ENGINEERING COLLEGE
Estd : 2007
సాయి తిరుమల NVR ఇంజనీరింగ్ కాలేజి
సాతులూరు, నాదెండ్ల మండలం
TIRUMALA ENGINEERING COLLEGE
తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్
NAAC (A+) & NBA Accredited AUTONOMOUS
జొన్నలగడ్డ - నరసరావుపేట. ✆ 92487 52999, 94404 53866
వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రై. లిమిటెడ్
డి.నెం. 9-7-45, సాంబశివ కాంప్లెక్స్, అరండల్‌పేట, నరసరావుపేట
జయ పరమేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్
నరసరావుపేట

ప్రజా చైతన్యానికి నాటికలు దోహదం


విముక్తి నాటికలోని దృశ్యం


ఇతిహాసం నాటికలోని దృశ్యం

ఫిరంగిపురం, జనవరి 16: ప్రజలను చైతన్యవంతం చేసేది నాటికలేనని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో అభినయ నాటక కళా పరిషత్ రాష్ట్రస్థాయి నాటికల పోటీల చివరి రోజైన మంగళవారం రాత్రి జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నాటకరంగంలో విశేష అనుభవం గల బొప్పన నరసింహారావుకు రంగస్థల శ్రామికుడు అనే విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధికార ప్రతినిధి గద్దె లక్ష్మి, అభినాయ నాటక కళా పరిషత్ వ్యవస్థాపకులు అభినయ శ్రీనివాస్, డాక్టర్ బాజీ బాబు, కోసూరు సుబ్బారావు, గుంటుపల్లి కృష్ణారావు, కొంగర శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రా రాధాకృష్ణ, జీవీవీ శంకర్, రామకృష్ణ ప్రసాదు, తిరుమలేశ్వరరావు, సర్పంచ్ జీ చౌడయ్యలు పాల్గొన్నారు.

మొదటి నాటికగా విముక్తి... మత్తు పదార్థాల నుంచి యువతకు విముక్తి కల్పించి దేశాన్ని రక్షించుకుందాం అనే సందేశంతో ఈ నాటికను ఉషోదయ కళా నికేతన్ కాట్రపాడు వారు ప్రదర్శించారు. ఇతిహాసం... మనిషి జన్మకు అర్థం పరమార్థం అమ్మ చరితమే అనే ఇతిహాసం నాటిక మైత్రీ కళా నిలయం విజయవాడ వారు రెండవ నాటికగా ప్రదర్శించారు.

రాష్ట్ర ఉత్తమ ప్రదర్శనగా కొత్త పరిమిళం

అభినయ నాటక కళా పరిషత్ మండలంలోని పొనుగుపాడు గ్రామంలో ఈనెల 12, 13, 14, 15, 16 తేదీల్లో జరిగిన 19వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా శర్వాణి గిరిజన సాంస్కృతిక సేవా సంస్థ బొరివంక వారి కొత్త పరిమళం నాటిక ఎంపికైంది. అలాగే ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా మైత్రి కళానిలయం విజయవాడ వారి ఇతిహాసం నాటిక, ఉత్తమ రచన హక్కు నాటిక రచయిత ఆడారి సోమశేఖర్, ఉత్తమ దర్శకత్వం బీఎంఎస్ పట్నాయక్ (కొత్త పరిమిళం), ఉత్తమ నటుడు డాక్టర్ గోపాల్ పాత్రధారి ఎం పోలినాయుడు (కొత్త పరిమిళం), ఉత్తమ నటి సావిత్రమ్మ పాత్రధారి ఎన్ రత్నకుమారి (ఇతిహాసం), ఉత్తమ ప్రతినాయకుడు ఉస్మాన్‌ఖాన్ పాత్రదారి ఎం వెంకటరాజు (కొత్త పరిమిళం), ఉత్తమ హాస్యనటుడు వీక్యా రావు పాత్రధారి వేణుగోపాల్ (హక్కు), ఉత్తమ సంగీతం లీలా మోహన్, ఉత్తమ క్యారెక్టర్ నటుడు నరసయ్య పాత్రధారి చెరుకూరి సాంబశివరావు (విముక్తి), ఉత్తమ లైటింగ్ దివాకర్ ఫణీంద్ర(మూల్యం), ఉత్తమ రంగాలంకరణ దివాకర్ ఫణీంద్ర, జ్యూరీ ప్రదర్శన సిరిమువ్వ కల్చరల్ (హక్కు), సహాయ నటి రమాదేవి పాత్రదారి ఆర్ రాజేశ్వరి (ఇతిహాసం), ఉత్తమ ఆహార్యం ఎస్ రమణారావు(కొత్త పరిమళం)లు ఎంపికై నగదు బహుమతులు, మెమొంటోలను అందుకున్నారు.

మూడు ముక్కలాటతో భవిష్యత్‌ను నాశనం చేయొద్దు

● అమరావతి తెలుగు ప్రజల సంపద ● 1491 చేరుకున్న రైతుల ఆందోళనలు


మందడం శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్నరైతులు

తుళ్లూరు, జనవరి 16: మూడు ముక్కల ఆటతో బంగారం లాంటి భవిష్యత్‌ను నాశనం చేయవద్దని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1491వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి వారు మాట్లాడుతూ, అమరావతి తెలుగు ప్రజల సంపదని స్పష్టం చేశారు. ప్రజా రాజధాని నిర్మాణం జరుగుతుందంటే సంతోషంగా జీవనాధారమైన భూములిచ్చామన్నారు. ఆ సంతోషం కాస్త మూడు రాజధానులనటంతో ఆవిరైపోయిందన్నారు. అయినా సరే ఐదు కోట్ల మంది కోరుకునే అమరావతి రాజధాని నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. మూడు ముక్కల ఆటతో భవిష్యత్ నాశనం కాకూడదనే మా పోరాటమన్నారు. హైకోర్టు తీర్పును గౌరవించనప్పుడు పాలించే అర్హతను సీఎం జగన్‌రెడ్డి కోల్పోయాడన్నారు. ఎప్పటికీ ఆంధ్రుల రాజధాని అమరావతేనని పేర్కొన్నారు. దోచుకొని దాచుకుంటున్నారు కాని అమరావతి అభివృద్ధిని కొనసాగించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు.


కోడిపందెం వేస్తూ సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనగాని, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని తదితరులు

సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేదే సంక్రాంతి

● రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలి
● ఉమ్మడి కుటుంబాలతోనే సంతోషం ● ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, జనవరి 16: సంస్కృతి, సంప్రదాయాలకు తెలియజేసే పెద్ద పండుగ సంక్రాంతేనని.. తీరప్రాంతంలోని రైతులు, పాడిపంటలు, సుఖసంతోషాలతో గడపాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గరువురోడ్డు మాగంటివారితోటలో పరిటాల యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంప్రదాయాల పండుగలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానురాను ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ మరుగున పడిపోతోందన్నారు. రానున్న తరాలవారికి ఉమ్మడి కుటుంబాలు, గ్రామాల్లో నిర్వహించే సంక్రాంతి సంబరాలు, వివిధ రకాల పండుగల గురించి తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. తల్లిదండ్రులు దృష్టిసారించి భవిష్యత్తు తరాలవారికి మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియజేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ అంటే గ్రామాల్లో భోగిమంటలు, వివిధ రకాల పిండివంటలు, కుటుంబసభ్యులతో ఆహ్లాదకరంగా చేసుకునేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనుమరుగవుతోందన్నారు. పరిటాల యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంబరాల కార్యక్రమంలో సంప్రదాయబద్ధమైన కోడి పందాలు వేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షుడు దండమూడి ధరణికుమార్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, కనగాల మధుసూదన్‌రావు, తాండవకృష్ణ, మద్రాస్ సాంబశివరావు, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, రేపల్లె పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కిన వైసీపీ ప్రభుత్వం



జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

సత్తెనపల్లి, జనవరి 16: వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం బీసీలను అణగ దొక్కుతూ మోసం చేస్తున్నదని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో గల టీడీపీ ప్రజావేదికలో మంగళవారం జయహో బీసీ సమావేశం జరిగింది. సమావేశానికి బత్తుల వెంకటస్వామి అధ్యక్షత వహించారు. సమావేశంలో జీవీ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఉందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక దానిని 24 శాతానికి తగ్గించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కోత కారణంగా వేలాది మంది బీసీలు రాజ్యాంగ పదవులను కోల్పోయారన్నారు. 54 కార్పొరేషన్‌లను ఏర్పాటుచేసిన ప్రభుత్వం వాటికి నిధులు ఇవ్వలేదన్నారు. కనీసం కూర్చోటానికి కుర్చీలు కూడా లేవన్నారు. బీసీల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. పల్నాడు జిల్లాలో బీసీ నేతలను ప్రభుత్వం హత్య చేయించిందన్నారు. బీసీలంతా సంఘటితంగా ప్రభుత్వం పై పోరాడాలన్నారు. టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలన్నారు. కన్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బీసీలకు అన్యాయం చేస్తున్నదన్నారు. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీసీలపై దాడులు, తప్పుడు కేసులు నమోదు చేయించారన్నారు. టీడీపీ మాత్రమే బీసీలకు గుర్తింపు ఇచ్చి రాజకీయ అవకాశాలు కల్పించిందన్నారు. టీడీపీకి బీసీలు వెన్నెముక అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు బీసీలంతా ఐక్యంగా పని చేయాలన్నారు. సమావేశంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, నియోజక వర్గ అధ్యక్షుడు తొరటి వెంకటరావు, నాయకులు పూజల వెంకటకోటయ్య, రాఘవ యాదవ్, ఆరేపల్లి ఏడుకొండలు, డబ్బుకొట్టు నారాయణ, తుమ్మల ఏడుకొండలు, మామిడి వెంకటేశ్వరరావు, నల గొర్ల నరసింహారావు, మారెళ్ళ మల్లేశ్వరరావు, స్వామి, నూర్ బాషా జానీ బాబు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు పాక్షిక విజయం...

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా చంద్రబాబు నాయుడు క్వాష్ పిటీషన్‌పై సుప్రీంకోర్టులో జస్టిస్ అనిరుద్ధబోస్ ఇచ్చిన తీర్పు పాక్షిక విజయంగా భావిస్తున్నామని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవి ఆంజనేయులు, అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేత మన్నెం శివనాగ మల్లేశ్వరరావులు అన్నారు. చంద్రబాబు కేసులో తగిన అనుమతులు లేకుండా ముందుకువెళ్ళారని, సెక్షన్ 17ఏ కింద ముందస్తు అనుమతులు లేకపోతే అది చట్ట విరుద్ధమని జస్టిస్ అనిరుద్ధబోస్ ఆ తీర్పులో వెళ్ళడించారన్నారు. రాజకీయ ప్రేరేపిత కేసు కాబట్టి తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. తీర్పు కొంచెం ఆలస్యం అయినా ఖచ్చితంగా త్రిసభ్య ధర్మాసనంలో న్యాయం జరుగుతుందన్నారు.

ప్రాణం పోయేవరకు టీడీపీతోనే ప్రయాణం

● అసత్య ప్రచారాలు పట్టించుకోను
● మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, జనవరి 16: తానేదో టీడీపీ వీడి వైసీపీలో చేరుతున్నట్లుగా సాక్షి పత్రిక, చానల్‌లో చేస్తున్న అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఆవిర్భావం నుండి తమ కుటుంబ ప్రయాణం ఎన్‌టీఆర్, చంద్రబాబు, లోకేశ్‌తోనే కొనసాగుతూ వస్తున్నదని, తానెన్ని ఆటుపోట్లను ఎదుర్కొన్నా చంద్రబాబు, లోకేశ్‌లు తనను ఆదరిస్తున్నారని యరపతినేని పేర్కొన్నారు. ఆనాటి ఎన్‌టిఆర్ నుండి నేటి చంద్రబాబు వరకు వారి ఆశీస్సులతోనే గురజాల నియోజకవర్గం నుండి 7వ సారి పోటీ చేయనున్నానని స్పష్టం చేశారు. మాచవరం మండలంలో సరస్వతి భూముల వ్యవహారంలో జగన్‌పై తాను చేసిన ఆరోపణల కక్షతోనే ఇప్పుడు వైసీపీ పత్రిక, చానల్ తనపై పార్టీ మారుతున్నారంటూ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. వారు ఎంత దుష్ప్రచారం చేసుకున్నా తన వెంట్రుక కూడా ఊడదని, అవన్నీ తాను పట్టించుకోనన్నారు. తనకు... తన కుటుంబానికి గురజాల నియోజకవర్గంతో వున్న అనుబంధం ఏమిటో... చంద్రబాబుకు, లోకేశ్‌లకు తెలుసని యరపతినేని స్పష్టం చేశారు.

మేమంతా రాజీనామా చేస్తాం...

● అధికార పార్టీ అక్రమకేసులు, వేధింపులపై మాకు అండగా ఎవరు నిలుస్తారని తెనాలి టీడీపీ కౌన్సిలర్ల ఆవేదన
● బుజ్జగించి పంపిన ఆనందబాబు, ఆలపాటి ● అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనన్న ఆలపాటి

తెనాలి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మాపై బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటే ఇప్పటివరకూ ఆలపాటి అండగా ఉన్నారన్న ధైర్యంతో పార్టీ కార్యకలాపాలలో ముందుకు వెళుతుంటే, రేపటి రాజకీయ భవితవ్యమేమిటో అర్థంకాక ఆందోళన చెందుతున్నామని తెనాలి టీడీపీ కౌన్సిలర్లు మరికొందరు నాయకులు మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబును గుంటూరులో కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రేపటి రోజున పార్టీ బతికుండాలంటే అధిష్ఠానం కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే మా పదవులకు రాజీనామాచేసి ఇంట్లో కూర్చోవడం తప్ప మేం చేసేదేమీ లేదని స్పష్టంచేశారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని దిక్కరించే ఉద్దేశం తమకు లేదని, మా నియోజకవర్గ భవిష్యత్తు, పార్టీ కార్యకర్తలు, నాయకుల మనుగడ, భద్రత ప్రశ్నార్థకమవుతుందన్న భయంతోనే మిమ్మల్ని అభ్యర్థించేందుకు వచ్చామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబును కలిసి విన్నవించుకునేందుకు అవకాశం కల్పించాలని వారు ఆనంద్‌బాబును కోరారు. ఎనిమిది మంది టీడీపీ కౌన్సిలర్లు, మరికొందరు సర్పంచ్‌లు, పార్టీ పదవుల్లో ఉన్న కొందరు నాయకులు తమ నిర్ణయాన్ని వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని.. ఎవ్వరూ అధైర్యపడి ఏ నిర్ణయాలు తీసుకోవద్దంటూ ఆనంద్‌బాబు వారికి సర్దిచెప్పారు. నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆనంద్‌బాబును కలిసిన విషయం తెలిసి ఆలపాటి వారిని తమ దగ్గరకు పిలిపించుకుని వారిని బుజ్జగించారని సమాచారం. పార్టీ నిర్ణయానికి అందరం బద్దులమై ఉండాల్సిందేనని, దీనిని ఎవరూ అతిక్రమించేందుకు వీలులేదని వారించినట్లు సమాచారం. పార్టీ అధినేతను కలవాల్సిన అవసరం లేదని రాజీనామాల ప్రస్తావనే ఎవరూ తీసుకురావద్దని వారిని వారించినట్లు సమాచారం. అయితే బుధవారం పార్టీ నియోజకవర్గ సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేసుకుని అందరం కలిసి చర్చించుకుంటామని.. ఆ తరువాతే మా నిర్ణయాన్ని చెప్తామని తెనాలి, కొల్లిపర మండల నాయకులు ఆలపాటి ముందు స్పష్టం చేసినట్లు సమాచారం. మరోపక్క వైసీపీ సోషల్ మీడియాలో వీరిపై రకరకాలుగా పోస్టులు రావడం, నాయకులను, కార్యకర్తలను కించపరిచేలా వ్యంగీకరించడంపై స్థానిక నేతలు మండిపడ్డారు.

జోన్-3లో పలువురు తహసీల్దార్ల బదిలీ

● ఈసీ ఆదేశాల మేరకు సీసీఎల్ఏ ఉత్తర్వులు

గుంటూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తహసీల్దార్ల బదిలీలను ప్రభుత్వం చేపట్టింది. సొంత జిల్లాలో, మూడేళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్లను రాష్ట్ర భూపరిపాలనశాఖ ముఖ్య కమిషనర్(ఎఫ్ఏసీ) ఏఎండీ ఇంతియాజ్ బదిలీ చేశారు. కనుమ పండగ రోజున మంగళవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కాపురం ఆర్‌డీవో కార్యాలయం నుంచి చుండూరు తహసీల్దార్‌గా టీ బాలాజీ విశ్వనాథ్‌ని బదిలీ చేశారు. పల్నాడు కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వైవీబీ కుటుంబరావుని గిద్దలూరు తహసీల్దార్‌గా, బాపట్ల కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ పీ సీతారత్నంని లింగసముద్రం తహసీల్దార్‌గా పోస్టింగ్ వేశారు. పీ కృష్ణకాంత్(బాపట్ల కలెక్టరేట్)ను కందుకూరు తహసీల్దార్‌గా, జీ శ్రీచరణ్(బాపట్ల డీఏవో)ని మర్రిపాడు తహసీల్దార్‌గా, గుంటూరు ఆర్‌డీవో కార్యాలయ డీఏవో షేక్ ఇస్మాయిల్‌ని విడవలూరు తహసీల్దార్‌గా, ఎం పూర్ణచంద్రరావు(గుంటూరు కలెక్టరేట్ సూపరింటెండెంట్)ని వెంకటాచలం తహసీల్దార్‌గా, బీ వెంకటస్వామి(తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్)ని రాపూరు తహసీల్దార్‌గా, ఏవీపీ చంద్రారెడ్డి(నరసరావుపేట డీఏట)ని వరికుంటపాడు తహసీల్దార్‌గా, పీ జాన్‌పీటర్(రేపల్లె డీఏవో)ని దిగదర్తి తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్ శివనాగిరెడ్డి(గురజాల డీఏవో)ని ఆత్మకూరు తహసీల్దార్‌గా, కే గోపికృష్ణ(బాపట్ల ఏవో)ని చేజర్ల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ వారంలోనే మరికొంతమంది బదిలీలు కూడా జరుగుతాయని రెవెన్యూవర్గాల ద్వారా తెలిసింది.

రాష్ట్రస్థాయి బలప్రదర్శనలో విజేత పగడంవారిపాలెం ఎడ్ల జత


14వ రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, జనవరి 16: బాపట్ల పట్టణంలోని భీమావారిపాలెం శ్రీకోదండరామాలయం కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ 14వ రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను నిర్వహించారు. స్థానిక మచ్చావారిపాలెం ఆలపర్తి ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన ఈ పోటీలను అన్నం సతీష్ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుంచి 21 ఎడ్లజతలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో చెరుకుపల్లి మండలం పగడంవారిపాలెంకు చెందిన కుంచాల వేదలతా రెడ్డి ఎడ్లజత విజేతగా నిలిచింది. బాపట్లమండలం పోతురాజుకొత్తపాలెంకు చెందిన మరుప్రోలు చెన్నకేశవరెడ్డి ఎడ్లజత ద్వితీయ బహుమతి, బోయనవారిపాలెంకు చెందిన గొర్ల యశ్వంత్ ఎడ్లజత తృతీయ స్థానంలో నిలిచాయి. వీరికి వరుసగా రూ.30వేలు, రూ.25వేలు, రూ.20వేల చొప్పున నగదు బహుమతులు, మెమొంటోలు అందజేసి అభినందించారు. అదేవిధంగా నాలుగో బహుమతిని ఆసోదివారిపాలెంకు చెందిన కుమ్మరి చంద్రమ్మ ఎడ్లజతకు రూ.10వేలు, ఐదో బహుమతిని ఈపూరుపాలెంకు చెందిన బాల వెంకటేశ్వర్లు ఎడ్లజతకు రూ.5వేలు, ఆరో బహుమతిని చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంకు చెందిన గోగినేని అశోక్ ఎడ్లజతకు రూ.3వేల చొప్పున అందజేశారు. ఇంకా ప్రోత్సాహక బహుమతులు బాపట్ల కాపుసంఘం నాయకులు, కమిటీ సభ్యులు కలిసి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల కాపు సేవాసంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, గోపాళం రెడ్డయ్య, అన్నం శ్రీనివాసరావు, అన్నం పవన్‌కుమార్, లేళ్ళ నాగు, రౌతు శ్రీనుబాబు, కొట్టా వెంకటరామకృష్ణ, బండ్రెడ్డి తాతారావు, తోట నవీన్, పమిడిబోయన వెంకటేశ్వర్లు, ఆళ్ళ శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ శ్రీనివాసరావులు సహకరించగా కమిటీ సభ్యులు లేళ్ళ నరేంద్రనాథ్, రౌతు రామాంజనేయులు, జిడుగు శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ శ్రీనివాసరావు, రామిడి రవిచంద్ర, కత్తి మురళీ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఆటో

● ఐదుగురికి తీవ్రగాయాలు


ఆటోప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు

బాపట్ల, జనవరి 16: బాపట్ల పట్టణంలోని విలియంబూత్ జూనియర్ కళాశాల వద్ద అదుపు తప్పిన ఆటో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే చీరాల నుండి బాపట్ల వైపు వస్తున్న ఆటో డివైడర్‌ను ఢీకొట్టటంతో అందులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో కుంచాల సుబ్బారెడ్డికి తీవ్రగాయాలు కావటంతో ప్రథమచికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భోగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ముగ్గురికి కూడా గాయాలు కావటంతో ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

హోరాహోరీగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు


మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

ఈపూరు, జనవరి 16: మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో రైతు మిత్ర ఆధ్వర్యంలో డే అండ్ నైట్ నిర్వహిస్తున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగళవారం పోటీలను సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ రోజులలో సంప్రదాయ క్రీడలను నిర్వహించడం గ్రామ సమైక్యతను కాపాడుతుందన్నారు. మంగళవారం జరిగిన పోటీలలో 12 జట్లు లీగ్ దశకు చేరుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఢిల్లీపై హర్యానా, ముప్పాళ్ళపై వెస్ట్ బెంగాల్, కర్ణాటకపై హర్యానా, విజయవాడపై ముప్పాళ్ళ, ముప్పాళ్ళపై ఢిల్లీ జట్లు గెలిచాయి. బుధవారం లీగ్ పోటీలు నిర్వహించనున్నారు.

నారా లోకేశ్ అందించిన సిమెంటు బల్లల ధ్వంసం

● వరుసగా రెండ్రోజులు అర్ధరాత్రివేళల్లో..
● తుమ్మపూడి, పేరుకలపూడి గ్రామాల్లో ఘటనలు
● వైసీపీ నాయకుల పనే అంటున్న పార్టీ నాయకులు

దుగ్గిరాల, జనవరి 16: మండలంలో వైసీపీ నాయకులు పేట్రేగిపోతున్నారు.. ప్రజల సౌకర్యార్థం మన మంగళగిరి-మన లోకేశ్ పేరిట ఏర్పాటుచేసిన సిమెంటు బల్లలను రాత్రివేళల్లో పగుల కొట్టి విధ్వంసం సృష్టించారు. భోగినాటి రాత్రి తుమ్మపూడి గ్రామం వద్ద తెనాలి-విజయవాడ మెయిన్‌రోడ్ పరిసరాల్లో ఏర్పాటుచేసిన 4 సిమెంటు బల్లలను పగులగొట్టి వాటి ముక్కలను గ్రామంలోని మురుగుకాల్వల్లో పడవేశారు. టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదుచేయడం మంగళగిరి సీఐ నాగభూషణం, రూరల్ ఎస్సై శివనాంచారయ్య, ట్రెయినీ డీఎస్పీ, దుగ్గిరాల ఎస్‌హెచ్‌ఓ పి.గీత ఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. ఇది జరిగి 24గంటలు గడవక ముందే ఆదివారం రాత్రి పేరుకలపూడి గ్రామాల్లో 9 సిమెంటు బల్లలను పగులగొట్టి మరోమారు విధ్వంసం సృష్టించారు. టీడీపీ కార్యకర్తలను, అభిమానులను భయాందోళనకు గురిచేయడమే లక్ష్యంగా జరుగుతున్న దారుణాలుగా టీడీపీ నాయకులు చెబుతున్నారు. పథకం ప్రకారమే సిమెంటు బల్లల ధ్వంసం ప్రారంభించారని వారు పేర్కొన్నారు. తుమ్మపూడిలో జరిగిన ఘటన పట్ల తెనాలి-విజయవాడ మెయిన్‌రోడ్‌లో టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి, మాజీసర్పంచ్ నర్రా శ్రీనివాసరావు, ఎస్సీసెల్ కార్యదర్శి బుస్సా నాగరాజు, కో-ఆప్షన్‌సభ్యుడు వహీదుల్లా తదితర నాయకులు, ముస్లిం, ఎస్సీ, ఎస్టీ యువకులు మెయిన్‌రోడ్‌వద్దకు చేరుకుని దోషులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. పేరుకలపూడి ఎంపీటీసీ తాళ్ల అశోక్ మాట్లాడుతూ, రాత్రి 9గంటల సమయంలో విద్యుత్‌సరఫరా నిలిపివేసి సిమెంటు బల్లల ధ్వంసానికి పాల్పడ్డారన్నారు. ఏఈకి సమాచారం ఇవ్వగా గ్రామంలో అత్యవసరార్థం ఏర్పాటుచేసిన మెయిన్‌స్విచ్‌ను తీసివేసినట్లు లైన్‌మెన్ తనిఖీలో తేలిందని చెప్పారన్నారు.


ధ్వంసం చేసిన లోకేశ్ పేరుతో ఉన్న సిమెంటు బల్లలను పరిశీలిస్తున్న కేసంనేని శ్రీఅనిత, నర్రా శ్రీనివాస్, బుస్సా నాగరాజు తదితరులు

సిమెంటు బల్లల ధ్వంసంపై కేసు నమోదు

● సర్పంచ్ గంగాధర్ మరో ఇద్దరిపై ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ అశోక్

పేరుకలపూడిలో ఆదివారం రాత్రి 9 సిమెంటు బల్లల ధ్వంసం ఘటనపై ఎంపీటీసీ తాళ్ల అశోక్ ఫిర్యాదుచేసినట్లు పోలీసులు తెలిపారు. తుమ్మపూడి, పేరుకలపూడి గ్రామాల్లో వరుసగా రెండ్రోజులు రాత్రివేళల్లో సిమెంటు బల్లలు ధ్వంసం చేయగా ఘటనా స్థలాలను ట్రెయినీ డీఎస్పీ, ఎస్‌హెచ్‌వో పి.గీత, మంగళగిరి రూరల్ సీఐ నాగభూషణం, ఇన్‌చార్జి ఎస్ఐ శివనాంచారయ్యలు పరిశీలించారు. బల్లల ధ్వంసంపై సర్పంచ్ గంపల గంగాధర్ మరో నలుగురు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే తుమ్మపూడిలో 4 సిమెంటు బల్లల ధ్వంసంపై మాజీసర్పంచ్ నర్రా శ్రీనివాసరావు ఫిర్యాదుచేశారు. సమీపంలో జూనియర్ కళాశాల వద్ద ఉన్న సీసీ కెమెరాల ద్వారా ఫుటేజ్‌ను పరిశీలించాలని పోలీసులను కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119, 130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఫాస్ట్‌గా టైపింగ్ చేయగల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9885690202. AJG-166889

గుంటూరు సీటీ చంద్రమౌళి నగర్ ఏరియా - సాయి బాబ రోడ్‌లో నివసిస్తున్న 55-60 సంవత్సరాల వయస్సు కలిగిన దంపతులకు సహాయకురాలిగా పనిచేయుటకు ఒక మహిళ కావలయును. ఆసక్తి కలవారు ఈ క్రింద నెంబర్‌ను సంప్రదించగలరు టైమింగ్స్ ఉదయం 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు మాత్రమే. మూర్తి : 9246665735. AJG-151737

అమ్మకం

గుంటూరు కంపెనీ అమ్మకం: ఇడ్లీరవ్వ, రాగిపిండి, బియ్యపుపిండి మెషినరీతోపాటు రన్నింగ్‌లో ఉన్న పరిశ్రమ అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. సెల్ : 99 666 53 787 AJB-258

రియల్ ఎస్టేట్

వినుకొండ టౌన్‌కి దగ్గరలో తెల్లబాడు ఊరి ప్రక్కనే సెంటు కేవలం 75,000, 16 సెంట్లు, 8 సెంట్లు ప్లాట్స్ కలవు. 30 అడుగుల రోడ్లు, చుట్టూ ప్రహరీ, సంప్ర: 9059440723 AJG-184037

సంక్రాంతి శుభాకాంక్షలు : గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ, జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ. సంప్ర: 9848986831. మీ మన్నెం లతీష్ గౌడ్. SJAA-347

కాజా, చిన్నకాకాని, కంతేరు, కొప్పురావూరు, నంబూరు, గుంటూరు, గోరంట్ల, మంగళగిరి, ఏపి రాజధాని పూలింగ్ ప్లాట్లు అమ్మదలచిన కొనదలచిన సంప్ర: మన్విత రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, కె. శివకోటేశ్వరరావు, సెల్ : 90141 43118, 90631 80888. AJG-184034

స్థలం అమ్మకము

గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని 160 గజముల నివాస గృహములకు మధ్య స్థలము తూర్పు దిక్కు మరియు త్రాగు నీరు, కరెంట్ సౌకర్యములతో అతి తక్కువ ధరకు అమ్మబడును. సంప్ర: 9493180043. AJG-166984

PLOT FOR SALE

కమర్షియల్ ప్లాట్ గుంటూరు సిటీకి దగ్గరలాం నుండి తక్కెళపాడు వెళ్ళే 100 లింకుల రోడ్డుకు 1613 చ.గ. రూ. 6900/- కాంపౌండ్ వాల్ కలదు. W.F. 9959127356. AJG-184036

గోల్డ్ ఫైనాన్స్

బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌కు బెట్టీ రేటు. స్పాట్ క్యాష్ సెల్ : 77801 13535 AJB-181861


బంగారం కొనబడును

బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999 AJB-181857

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఆత్మీయ సమావేశం సక్సెస్ !

- దేశ, విదేశాల నుంచి 10 వేల మంది హాజరు
- మాస్ డ్యాన్స్‌తో స్టెప్పులు వేసిన యరపతినేని

పిడుగురాళ్ల, జనవరి 16: దాచేపల్లిలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి దేశ విదేశాలలో, ప్రముఖ పట్టణాలలో వుంటున్న సుమారు 10 వేల మంది యువతీ యువకులు, కుటుంబసభ్యులు సమావేశానికి హాజరుకాగా, వారందరికీ యరపతినేని స్వాగతం పలికారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమావేశం గురజాలలో మునుపెన్నడూ జరుగని రీతిలో నిర్వహించారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరికి సంక్రాంతి సంబరాలు విశిష్టత ఉట్టిపడేలా సమావేశం ప్రాంగణం తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ దేశ, విదేశాలలో ఎక్కడున్నా గురజాల యువత బాగుండాలనే ఆకాంక్షించారు. నేటి సంక్రాంతి సంబరాలు బావితరాలకు గుర్తుండే విధంగా నిర్వహించడం జరిగిందని, అందరూ ఐకమత్యంతో గురజాల పేరు గుర్తుండేలా ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం యువతతో యరపతినేని శ్రీనివాసరావు మాస్ డ్యాన్స్‌తో స్టెప్‌లు వేసి ఉత్సాహాన్ని నింపారు. పలుప్రాంతాలలో స్థిరపడిన యువత మాత్రం రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే చంద్రబాబే సీఎంగా వుండటం ఎంతో అవసరమని, అందుకు తగిన రీతిలో తాము స్పందిస్తామని మాట్లాడారు. చంద్రబాబుతోనే సర్వత్రా అభివృద్ధి సాధ్యమని వైద్య విద్యార్థి కేళావత్ బిక్షాదేవరాజ్‌నాయక్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వుంటే రాష్ట్రంలోనే ఐటి రంగం అభివృద్ధి చెంది వుండేదని బండ్ల శివకుమార్, అంజలి దంపతులు అన్నారు.


సభలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

మానసిక ఉల్లాసానికి ఆటలు దోహదం

- టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ


విజేతలకు బహుమతులు అందజేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

రాజుపాలెం, జనవరి 16 : ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని ఆకులగణపవరం గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు గ్రామ తెలుగుయువత ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్ రూ.15 వేలు, రెండవ బహుమతి కనుమూరి బాజిచౌదరి రూ.10 వేలు నగదు, షీల్డ్‌లను మంగళవారం కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, గుత్తా వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్రా మల్లయ్య, మాజీ సర్పంచ్ నల్లూరి లక్ష్మీనారాయణ, మొరసా శ్రీను, తమటం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మన ప్రభుత్వం వస్తుంది : కన్నా

రాజుపాలెం, జనవరి 16 : త్వరలో టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుందని అప్పుడు రాజ్యాంగ బద్ధంగా పరిపాలన సాగుతుందని మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. రాజుపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలలోని విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగం రాజా, మాజీ సర్పంచ్ వాసా వేంకటేశ్వర్లు, సఖానాల వలరాజు, చోక్కా గాలయ్య, చోక్కా శ్రీను, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లేబాకుల బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీను, నారపుశెట్టి అంకమ్మరావు, చోక్కా బుల్లాబ్బాయి, దుడుకు రామారావు, సఖినాల ధర్మారావు, గుడారి గంగరావు, పెమ్మ అంకమ్మరావు తదితరులు ఉన్నారు.

లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

అమరావతి, జనవరి 16 : స్థానిక పట్నం మాలపల్లి లోని ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ చర్చి 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఉదయం జరుగుతున్న ప్రత్యేక ప్రార్ధనలలో పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. శ్రీధర్ రాకతో చర్చి నిర్వాహకులు, సంఘస్తులు స్వాగతం పలికారు. స్థానిక క్రైస్తవులతో కలసి ప్రార్ధనలలో పాల్గొన్నారు. పాస్టర్ పాల్ నాయకులకు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎం.విష్ణు, టీడీపీ జిల్లా నాయకులు కె.వసంతరావు, జి.కిరణ్, భాగ్యరావు, సుందరరావు, చెరుకూరి బాబు, శ్రీలం నరసింహరావు, అనిల్, లవ్‌బాబు, లూథర్, ఖాన్‌సాహెబ్, ఉపసర్పంచ్ నిమ్మా విజయసాగరబాబు, నాగేశ్వరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.


చర్చిలో ప్రార్ధనలలో పాల్గొన్న కొమ్మాలపాటి శ్రీధర్

నేడు కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం

- చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు

నరసరావుపేట టౌన్, జనవరి 16: కృష్ణవేణి గ్రూప్ డైరెక్టర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన బోధన పద్ధతులలో అనుభవజ్ఞులైన బోధన సిబ్బందితో స్థాపించిన కే-రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ బుధవారం ప్రారంభం అవుతుందని చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్కూల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌ను మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొంటారని అన్నారు. కే-రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ బర్నబాస్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు





దిక్సూచి DIKSUCHI



పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

భారత రాజ్యాంగం - ముఖ్య చట్టాలు

పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు 'భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం', 'రాజ్యాంగ పరిషత్' అంశాలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. తొలుత రాజ్యాంగంలోని అన్ని అంశాలను అర్థం చేసుకోవాలి. ఆ తరవాత భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ పరిషత్ అనే అంశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.

1858 చట్టానికి పూర్వం భారతదేశంలో బ్రిటిష్ ప్రతినిధిని గవర్నర్ జనరల్ అని పిలిచేవారు(బ్రిటిష్ ఇండియాలో). 1858 చట్టం తరవాత వైస్రాయ్ అనే పదం వ్యవహారంలోకి వచ్చింది. కానీ వ్యవహారికంలో బ్రిటిష్ ప్రతినిధిని బ్రిటిష్ పాలిత రాష్ట్రాల్లో గవర్నర్ జనరల్‌గా, స్వదేశీ సంస్థానాల్లో వైస్రాయ్‌గా పిలిచేవారు. 1858 చట్టం ఫలితంగా, 1784 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన బోర్డ్ ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ అనే పదవులు రద్దయ్యాయి. 1858 భారత ప్రభుత్వ చట్టంతోనే భారత రాజ్యాంగ చరిత్ర ప్రారంభమైందని రాజ్యాంగ విశ్లేషకుడు డి.డి.బసు పేర్కొన్నాడు.

కౌన్సిల్ చట్టం-1861: ఈ చట్టం ద్వారా వికేంద్రీకృత పాలనను తిరిగి పునరుద్ధరించినట్లయింది. 1773 చట్టం ద్వారా రద్దు చేసిన బొంబే, మద్రాస్ శాసనాధికారాలను పునరుద్ధరించారు. కొత్తగా పంజాబ్, బెంగాల్ నార్త్ ఈస్టర్న్ ఫ్రాంటెయిర్‌లో నూతన లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేశారు.

- భారతదేశంలో మొదటిసారిగా బ్రిటిష్ పాలిత రాష్ట్రాల్లో 'శాసన మండళ్లు' ఏర్పాటుచేశారు. రాజ్యాంగ నిర్మాణంలో భారతీయ రాజులకు, జమీందారులకు అవకాశాన్ని కల్పించారు.
- పోర్టుఫోలియో విధానాన్ని మొదటిసారిగా 1859లో ప్రవేశపెట్టారు. ఈ చట్టం ద్వారా 1862లో కలకత్తా, బొంబే, మద్రాస్‌ల్లో మొదటగా హైకోర్టులను ఏర్పాటుచేశారు. గవర్నర్ జనరల్‌కు ఆర్డినెన్స్‌లను జారీచేసే అధికారాన్ని కల్పించారు. కేంద్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మొదటిసారిగా భారతీయులకు ప్రాతినిధ్యాన్ని కల్పించారు. అలా ప్రాతినిధ్యం పొందివారు 1. నాగేంద్రసింగ్(పాటియాలా మహారాజు) 2. నారాయణ్‌సింగ్(బెనారస్ మహారాజు) 3. సర్ దినకర్‌రావు.

కౌన్సిల్ చట్టం-1892: 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటవడం, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వివిధ స్వాతంత్ర్య ఉద్యమాలపై భారతీయులు అవగాహన పెంపొందించుకోవడం, బ్రిటిష్ పాలనలో లోపాలను అవగాహన గల భారతీయులు సమాజంలో ప్రచారం చేయడం ఫలితంగా ఈ చట్టాన్ని రూపొందించారు.

- దేశంలో శాసనమండలికి తొలిసారి పరోక్ష ఎన్నికలు జరిగాయి. ఈ చట్టం ద్వారా కేంద్ర శాసనసభలో భారతీయుల ప్రాతినిధ్యాన్ని ఆరుగురికి పెంచారు. ఈ చట్టం ద్వారా శాసనసభలో సభ్యత్వాన్ని పొందినవారు: 1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) గోపాలకృష్ణ గోఖలే 3) దాదాబాయ్ నౌరోజి 4) రాస్ బిహారి ఘోష్ 5) బిల్‌గ్రామి 6) ఫిరోజ్ షా మెహతా

మింటో మార్లే సంస్కరణలు-1909: వైస్రాయ్‌గా మింటో, రాజ్య కార్యదర్శిగా మార్లే ఉన్నారు. ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటుచేశారు. ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పరిమిత ప్రాతిపదికన ప్రవేశపెట్టారు. అలాగే కేంద్ర శాసన శాఖ సభ్యుల సంఖ్యను 60 మందికి పెంచారు.

- వ్యాపారులకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించారు. విద్య, సంపద, పన్ను చెల్లింపుల ఆధారంగా పరిమిత ఓటుహక్కును కల్పించారు. కేంద్ర శాసనశాఖ దేశ బడ్జెట్‌ను చర్చించవచ్చు. అదేవిధంగా గవర్నర్ జనరల్ కమిటీలో ఎంపికకు భారతీయులకు అవకాశాన్ని కల్పించారు. కేంద్ర శాసన సభలో బడ్జెట్‌తో సహా అన్ని అంశాలపై ప్రశ్నించే అవకాశాన్ని, తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశాలను కల్పించారు.

గమనిక: 1) గవర్నర్ జనరల్ కమిటీకి నియమితులైన మొదటి భారతీయుడు సత్యేంద్రసిన్హా.
2) మింటోను మత నియోజకవర్గాల పితామహుడిగా పిలుస్తారు.
3) ఈ చట్టమే దేశం ఇండియా-పాకిస్థాన్‌లుగా విడిపోవడానికి కారణమని విశ్లేషకుల అభిప్రాయం.

మాంటేగ్-ఛేమ్స్‌ఫర్డ్ చట్టం- 1919: ఈ చట్టం ద్వారా భారతదేశంలో పార్లమెంటరీ తరహా విధానాన్ని ఏర్పాటుచేశారు. (బాధ్యతాయుత ప్రభుత్వం). అప్పటికీ బ్రిటిష్ ఇండియాలో ప్రావిన్స్‌లు(రాష్ట్రాలు) ఉండటం వల్ల కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాలు రూపొందించారు. కేంద్ర జాబితా 47, రాష్ట్ర జాబితా 51 పాలనా అంశాలుండేవి. వైస్రాయ్‌గా ఛేమ్స్‌ఫర్డ్, రాజ్య కార్యదర్శిగా మాంటెగ్ వ్యవహరించారు.

- భారత హైకమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. దీని కార్యాలయం లండన్‌లో ఉంది.
- బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. రాష్ట్రాల్లో ద్వంద్వపాలనా విధానాన్ని ప్రవేశపెట్టారు.(ద్వంద్వ పాలనకు విలియం డ్యూక్ పునాది వేశారు).
- ద్వంద్వపాలన అంటే కొన్ని పాలనా అంశాలు(కీలకమైనవి) బ్రిటిష్‌వారి ఆధీనంలో పెట్టుకొని, మరికొన్ని అంశాలను భారతీయులకు అప్పగించడం.

1. రిజర్వ్‌డ్ అంశాలు: దీనిలో 28 పాలనాంశాలు ఉంటాయి. ఉదాహరణకు భూమి శిస్తు, ఆర్థిక, న్యాయ, జైళ్లు, నీటిపారుదల మొదలైనవి.

2. ట్రాన్స్‌ఫర్డ్ అంశాలు: దీలో 22 పాలనాంశాలుంటాయి. ఉదాహరణకు విద్య, వైద్యం, ప్రజారోగ్యం, వ్యవసాయం, స్థానిక సంస్థలు, రోడ్డు రవాణ కేంద్రంలో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.

1. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్: ఇది ఎగువ సభ. దీనిలో 60 మంది సభ్యులుంటారు.(ఎన్నికైనవారు 36 మంది, నామినేటెడ్ 24 మంది). సభ పదవీకాలం అయిదు సంవత్సరాలు. దీని తొలి ఛైర్మన్ ఫెడరిక్ వైట్.

2. లెజిస్లేటివ్ అసెంబ్లీ: ఇది దిగువసభ. దీనిలో సభ్యులు 144 మంది ఉంటారు. (ఎన్నికైనవారు 103, నామినేటెడ్ 41). సభ పదవీకాలం మూడు సంవత్సరాలు. దీనికి తొలి అధ్యక్షునిగా విఠల్‌బాయ్ జి.పటేల్, తొలి ఉపాధ్యక్షునిగా సచ్చిదానంద సిన్హా ఉన్నారు.

- సిక్కులకు, భారతీయ క్రైస్తవులకు, ఆంగ్లో-ఇండియన్లకు, యురోపియన్లకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటుచేశారు. లీ కమిషన్(1923-24) ఆధారంగా 1926లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేశారు. దీనికి తొలి ఛైర్మన్‌గా రాస్ బార్కర్.
- కేంద్ర బడ్జెట్ నుంచి రాష్ట్ర బడ్జెట్‌ను వేరుచేశారు. 1921లో ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఏర్పాటుచేశారు. అలాగే సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరుచేశారు. ఆడిటర్ జనరల్‌ను కూడా ఏర్పాటుచేశారు.
- గవర్నర్ జనరల్ కమిటీలోని ఆరుగురు సభ్యులకుగాను ముగ్గురు భారతీయులకు స్థానం లభించింది. ఈ చట్టాన్ని పది సంవత్సరాల తరవాత సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. 1921 నుంచి ఈ చట్టాన్ని అమలు పరిచారు.

విమర్శ: జాతీయోద్యమ నాయకులు ఈ చట్టాన్ని కిందివిధంగా విమర్శించారు.

1. మాంటెంగ్-ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు 'బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించాల్సింది కాదు, భారతీయులు స్వీకరించడం సరికాదు'. **- అనిబిసెంట్**
2. ఈ సంస్కరణలు భారతీయులకు నిరాశను కల్గించడమే కాక, అసంతృప్తినీ మిగిల్చాయి. సూర్యుడు లేని ఉదయం లాంటివి. **- బాలగంగాధర్ తిలక్.**
3. 'నేరమే అధికారమై నేరం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న ప్రతి ఒక్కడూ నేరస్థుడే'. **- మహాత్మా గాంధీ**



వి.చైతన్యదేవ్,
పోటీ పరీక్షల నిపుణులు

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/zrfFGLrలో చదవండి.

SCHOLARSHIP ALERT

V Able - Vidyadhan Disability Scholarship for Graduates



Description: V Able - Vidyadhan Disability Scholarship for Graduates 2023-24 is an opportunity offered by the Sarojini Damodaran Foundation (SDF), a non-profit organisation based in India, to Class 12 passed students facing disability.

Eligibility: Open for disabled students who have completed Class 12 and enrolled in a degree course in the year 2022, with at least 60% marks or a CGPA of 6 in their HSC examination. Students' annual family income must be below 4,00,000.

Prizes & Rewards: Up to 60,000 per annum

Last Date to Apply: 31-01-2024

Application: Online only

Short Url: www.b4s.in/aj/VVDS2

Tata Innovation Fellowship

Description: Tata Innovation Fellowship 2023-24 is an opportunity offered by the Department of Biotechnology, Ministry of Science & Technology, Government of India, to recognise and reward scientists in the fields of Biology and Biotechnology.

Eligibility: Open for Indian nationals under 55 years of age with a Ph.D. degree in Life Sciences, Agriculture, Veterinary Science, or a Master's degree in Medical Sciences, Engineering, or a closely related field.

- Applicants must have at least 5 years of postdoctoral research experience at a renowned national lab, university, or institute.
- Students should demonstrate an exceptional record of publications in peer-reviewed journals.
- Candidates must have made significant contributions to developing technologies or products.

Prizes & Rewards: A monthly fellowship of 25,000 and an annual contingency grant.

Last Date: 05-02-2024 ***Application mode :*** Online only

Short Url: www.b4s.in/aj/TIF1

buddy4study.com

వచ్చే సంక్రాంతికి మెగా ధమాకా



చిరంజీవి అభిమానులకు సంక్రాంతి సందర్భంగా డబుల్ ధమాకా ఇచ్చారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం (మెగా 156-వర్కింగ్ టైటిల్) టైటిల్, రిలీజ్ డేట్ ఖరారయ్యాయి. ఈ చిత్రానికి 'విశ్వంభర' అనే టైటిల్‌ను చిత్రబృందం ఖరారు చేసింది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన ప్రత్యేక వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫాంటసీ అడ్వంచర్‌గా వశిష్ఠ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని భారీ హంగులతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: ఛోటా కె నాయుడు.



ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి రూపొందిస్తున్న చిత్రానికి 'రాజా సాబ్' అనే పేరు నిర్ణయించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో 'రాజా సాబ్' చిత్రాన్ని దర్శకుడు మారుతి రూపొందిస్తుండడంతో సినిమా మీద అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వింటేజ్ లుక్‌లో లుంగీ కట్టుకున్న ప్రభాస్ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో 'డార్లింగ్' ప్రభాస్‌ను చూడడంతో అభిమానులతో పాటు సినిమా లవర్స్ అందరికీ ఫ్రెష్ ఫీల్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్‌ఫుల్ సినిమా చూడబోతున్న భావనని మారుతి కలిగించారు.

తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 'రాజా సాబ్' ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రానికి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీని, తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'మగధీర', 'బాహుబలి' చిత్రాలకు వి.ఎఫ్.ఎక్స్ అందించిన కమల్ కన్నన్ ఈ సినిమాను వర్క్ చేస్తున్నారు.

వచ్చే సంక్రాంతికి శతమానం భవతి సీక్వెల్



వచ్చే సంక్రాంతికి కోసం పన్నెండు నెలలు ముందుగానే బెర్త్ రిజర్వ్ చేసుకున్నారు నిర్మాత దిల్ రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బేనరుపై 2017లో శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ జంటగా 'శతమానం భవతి' చిత్రాన్ని ఆయన నిర్మించారు. సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో రూపుదిద్దుకొన్న ఈ చిత్రం భారీ సినిమాల పోటీని తట్టుకుని నిలబడి తిరుగులేని విజయం సొంతం చేసుకుంది. అంతే కాదు జాతీయ ఉత్తమ చిత్రంగా అవార్డ్ సాధించి తెలుగు చిత్ర పరిశ్రమ గొప్పతనం చాటింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'శతమానం భవతి నెక్స్ట్ పేజ్'ను రూపొందిస్తున్నట్లు దిల్ రాజు ప్రకటించారు. సినిమా పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తామనీ, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి 2025 సంక్రాంతికి సినిమా విడుదల చేస్తామనీ ఆయన వెల్లడించారు.




కాలం ఏదైనా మార్మోగే పేరు కంగువ

సూర్య కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'కంగువ'. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నాయి. దిశాపటానీ కథానాయిక. శివ దర్శకుడు. మొత్తం పదికి పైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా చిత్రబృందం 'కంగువ' సెకండ్ లుక్‌ను రిలీజ్ చేసింది. చారిత్రక నేపథ్యంలో కాల్పనిక గాథతో తెరకెక్కుతోన్న చిత్రం కావడంతో సూర్య యుద్ధ వీరుని లుక్‌లో మెరిశారు. 'గతం, వర్తమానం, భవిష్యత్... కాలం ఏదైనా నలుదిక్కులా మార్మోగే పేరు ఒక్కటే 'కంగువ'... అంటూ సూర్య లుక్‌కు మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్‌ను బట్టి సూర్య పాత్ర ఇందులో ఎంత శక్తిమంతంగా ఉండబోతోందో తెలుస్తోంది. బాబీ డియోల్, యోగిబాబు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/4l9sbA4 లో చదవండి.

అయోధ్యలో స్థలం కొన్న అమితాబ్




అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం ఈ నెల 22న జరుగుతుంది. దేశ, విదేశాలలో ఉన్న వారంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న కార్యక్రమం ఇది. రామమందిరం ఏర్పాటుతో అయోధ్య పరిసర ప్రాంతాల రూపురేఖలు వేగంగా మారిపోతున్నాయి. రామమందిరం ప్రారంభోత్సవం రోజునే సరయూ నది ప్రాంతంలో 45 ఎకరాల్లో 'సరయు ప్రాజెక్ట్' పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థ హౌస్ ఆఫ్ అభినందన్ లోధా కొత్త వెంచర్ ప్రారంభిస్తోంది. సరయు నది ఒడ్డున ఓ ఫైవ్ స్టార్ హోటల్ కూడా నిర్మించడానికి ఇప్పటికే లీలా ప్యాలెస్ గ్రూప్‌తో ఒప్పందం చేసుకుందీ సంస్థ. ఈ నేపథ్యంలో అమితాబ్ బచ్చన్ ఈ సంస్థలో పది వేల చదరపు అడుగుల స్థలం కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని విలువ ఎంతో తెలుసా? రూ. 14 కోట్ల 50 లక్షలు. 'ఈ ఆధ్యాత్మిక నగరంలో ఇల్లు కట్టుకోవాలన్నది నా కోరిక. అందుకే ఈ స్థలం కొన్నాను' అని అమితాబ్ పేర్కొన్నారు. అయోధ్యలో అమితాబ్ స్థలం కొనడంతో అక్కడి రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో జోష్ పెరగడం ఖాయం!

నిర్మాతే హీరోయిన్!



ఒక తెలుగు యువతి సినిమాలో హీరోయిన్‌గా నటించడం, ఆ చిత్రానికి ఆమే నిర్మాత కావడం, కథను కూడా అందించడం అరుదుగా జరిగే విషయం. అలా మల్టీ టాలెంటెడ్‌గా సుమయా రెడ్డి 'డియర్ ఉమ' చిత్రంతో అందరినీ ఆకట్టుకోనున్నారు. సుమ చిత్ర ఆర్ట్స్ సంస్థ పతాకంపై ఆమె నిర్మిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటిస్తున్నారు. సాయి రాజేశ్ మహదేవ్ దర్శకుడు. ఈ సినిమా గురించి సుమయా రెడ్డి మాట్లాడుతూ 'చిత్రం షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి త్వరలోనే విడుదల చేస్తాం. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో సాటే చక్కని సందేశం అందిస్తున్నాం. త్వరలో టీజర్ విడుదల చేస్తాం' అని చెప్పారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా సినిమా తీశారని, సినిమాలో లవ్, ఫ్యామిలీ సెంటిమెంట్, యాక్షన్ అంశాలు ఉన్నాయనీ దర్శకుడు తెలిపారు. కమల్ కామరాజ్, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూపలక్ష్మి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం! రధన్, ఛాయాగ్రహణం:రాజ్ తోట.





పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



మక్కాకు వెళ్తున్న మాజీ ఉప ఎంపీపీ నజీర్‌తో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లిలో యరపతినేని పర్యటన

దాచేపల్లి, జనవరి 16: గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం దాచేపల్లిలో పర్యటించారు. తొలుత నారాయణపురంలోని మక్కాకు వెళ్తున్న టీడీపీ మాజీ ఉప ఎంపీపీ షేక్ నజీర్‌ను, అతని కుటుంబసభ్యులతో సమావేశమై పలు విషయాలపై మాట్లాడారు. దాచేపల్లిలోని 3వ వార్డులో షేక్ ఖాశింసైదా నూతన గృహప్రవేశానికి హాజరై కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు. 1వ వార్డులో ఇటీవల మృతి చెందిన ముస్లిం నాయకుడు షేక్ హసన్ అహ్మద్, భీమవరపు కోటేశ్వరరావు కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాలలో తంగెళ్ల శ్రీనివాసరావు, బెల్లంకొండ భద్రి, వేముల తిరుమలకుమార్, మాజీ ఎంపీటీసీ వలి, అక్కినపల్లి బాలయ్య, బుర్రి కొండలు, భాస్కరరావు, రుద్రాల అచ్చారావు, వేముల వినోద్‌రెడ్డి, సొసైటీ నారాయణ, తదితరులున్నారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

కారంపూడి, జనవరి 16 : రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కాకానివారిపాలెం శివారులో నిర్వహించిన టీడీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్రమంతా మాదక ద్రవ్యాలతో నిండిపోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు అన్ని వర్గాలనూ ఆదరిస్తారన్నారు. అందరికీ అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మాజీ అధ్యక్షుడు తండా మస్తాన్‌జాని, కోదాడి బాలయ్య, బొల్నేడి కోటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాల్వ పేరయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల నాగేశ్వరరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు తుపాకుల చిన రత్తయ్య, మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, బొల్నేడి హరికృష్ణ, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో ఎద్దుకు అంగన్‌వాడీల వినతి



పిడుగురాళ్లలో ఎద్దుకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

పిడుగురాళ్ల, జనవరి 16: సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని అంగన్‌వాడీలు మండిపడ్డారు. గత 36 రోజులుగా పిడుగురాళ్ల ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద వివిధ రూపాలలో చేస్తున్న సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీల డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ ప్రభుత్వానికి ఇకనైనా బుద్ధి మారాలని ఎద్దు వద్ద వినతిపత్రం ఉంచి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలగపల్లి శ్రీను, అంగన్‌వాడీ నాయకురాలు శాంతమణి, హజ్రా, బుజ్జి, కవిత, పీర్‌మాబి, వెంకటరామా, హసీనా, గురవమ్మ, విజయరాణి, పూర్ణరాణి, లక్ష్మమ్మ, ఆశ పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జనవరి 16 : సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె మంగళ వారానికి 36వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని అంగన్‌వాడీ నేతలు సుజాత, సీఐటీయూ నేతలు పెండాల మహేష్, ఆంజనేయులు నాయక్‌లు అన్నారు.

తంగెడలో టీడీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

దాచేపల్లి, జనవరి 16: తంగెడ గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం గ్రామస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. తంగెడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చింతపల్లి హసన్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు 80 మందికి పైగా మహిళలు హాజరయ్యారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు 10 వేల రూపాయల విలువ కలిగిన బాక్స్‌లను శ్రీకృష్ణ యాదవ యువసేన అందజేసింది. ఈ కార్యక్రమానికి తుమ్మల నారాయణ, మాదినపాడు హసన్ అహ్మద్, యర్రగోల్ల నాగరాజు, బత్తుల సాంబిరెడ్డి, పమ్మి పుల్లారెడ్డి, వట్టెపు రాజశేఖర్, సయ్యద్ ఇస్మాయిల్, పట్లవీటి జైలాబ్దిన్, మాదినపాటి హసన్ అహ్మద్‌లు కార్యక్రమానికి సహకరించారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : కలెక్టర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

వెల్దుర్తి, జనవరి 16 : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని శిరిగిరిపాడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పలువురు గిరిజనులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద మంజూరైన గృహ నిర్మాణ పత్రాలను, ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ, డీఆర్‌వో కె.వినయఖాన్, డీఎంహెచ్‌వో రవి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, డీటీడబ్ల్యూవో వరలక్ష్మి, డీఎల్‌డీవో గఫ్రూ నాయక్, జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీపీ శివరామయ్య, ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డితోపాటు పలు మండలాల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద గ్రామస్థుల ఆందోళన

వెల్దుర్తి, జనవరి 16 : మండలంలోని కండ్లకుంటలో నెలకొన్న వివాదం నేపథ్యంలో గ్రామస్థులు మంగళవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన ఒకే సామాజిక వర్గీయుల మధ్య మాటామాటా పెరిగి వివాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఓ వర్గానికి చెందిన కొమ్ము సుధాకర్ అలియాస్ గాంధీని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ క్రమంలో సుధాకర్ కుటుంబసభ్యులు, బంధువులు స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. కాగా ఎస్‌ఐ శ్రీహరి ఆందోళన చేస్తున్న వారిలో ఒకరిపై దూసుకువెళ్లి చొక్కా పట్టుకొని లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా ఆందోళన చేస్తున్న వారంతా కేకలు వేస్తూ అడ్డుకున్నారు. అనంతరం అదుపులోకి తీసుకున్న సుధాకర్‌ను స్టేషన్ నుంచి పంపివేశారు. దీనిపై ఎస్‌ఐ వివరణ కోరగా.. గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు మేరకు సుధాకర్‌ను అదుపులోకి తీసుకున్నామని, అతని కుటుంబసభ్యులు రావడంతో వారితో మాట్లాడి సుధాకర్‌ను పంపించినట్లు చెప్పారు.

టీడీపీ, జనసేన ఫ్లెక్సీ చించివేత



గుర్తు తెలియని వ్యక్తులు చింపిన టీడీపీ, జనసేన ఫ్లెక్సీ

గురజాలటౌన్, జనవరి 16: మండలంలోని గంగవరంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని టీడీపీ, జనసేన నేతలు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ ఫ్లెక్సీని చించివేశారు. దీనిపై టీడీపీ, జనసేన నేతలు మండిపడుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి గానీ ఇటువంటి చర్యలకు పాల్పడడం దారుణమన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే అన్ని సమస్యలు పరిష్కారం

● టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ



కొండమోడుకు చెందిన వైసీపీ కుటుంబాలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జనవరి 16 : టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. రాజుపాలెం మండలం కొండమోడు, వీరమ్మ కాలనీకి చెందిన వంద ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాల వైసీపీ నేతలు గుర్రి రాంబాబు, బండారు లోకేష్‌ల ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ కన్నా లక్ష్మీనారాయణపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నాయకులు నర్రా బాబూరావు, గుత్తా వెంకటరావు, పూజల వెంకట కోటయ్య, అంకాళ్ళ ప్రభుదాసు, ఏపూరి రామయ్య, కోటా జోసెఫ్, శనగపూల నరసింహారావు, వెంకయ్య, రాఘవయాదవ్, ఒంగూరి అన్నపూర్ణ, ఓర్సు మేరీ, భార్గవ్, రాజు, నాని, ఇసాక్, నక్కపల్లి వెంకటేశ్వర్లు, గాజుల హనుమయ్య, యలమంద, శివయ్య పాల్గొన్నారు.

టీడీపీలో 50 బంజార కుటుంబాల చేరిక

సత్తెనపల్లి పట్టణ, నియోజకవర్గంలో సుగాలీలకు అన్ని విధాలా అండగా ఉంటానని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 3వ వార్డు సుగాలీ కాలనీలో కేతావత్ శంకర్ నాయక్, కాట్రావత్ పురుషోత్తం నాయక్ ఆధ్వర్యంలో 50 బంజార కుటుంబాలు వైసీపీని కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో సోమవారం రాత్రి టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలు మోపటం తప్పా చేసిందేమి లేదన్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, నాయకులు నూర్ బాషా జానీబాబు, ఆతుకూరి నాగేశ్వరరావు, పున్నయ్య నాయక్, గుంటూరు ఆశీర్వా దం, బండారు నాగరాజు, పూజల వెంకట కోటయ్య, రాంబో బుడే, బలిజేపల్లి సురేష్, కే.శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 21వ వార్డుకు చెందిన టీడీపీ నేతలు మారెళ్ళ స్వామి, జింకా లోకేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ దుగ్గి భద్రయ్య, 21వ వార్డు వైసీపీ ప్రెసిడెంట్ దండిబోయిన జగన్నాథంలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాపు జేఏసీ మండల అధ్యక్షుడిగా వీరాంజనేయులు

రెంటచింతల, జనవరి 16 : కాపు జేఏసీ(జాయింట్ యాక్షన్ కమిటి) మండల అధ్యక్షుడిగా గోలి గ్రామానికి చెందిన కోరే వీరాంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసనాయుడి నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా గంధ్ర శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి బ్రహ్మం, కార్యదర్శిగా ఉప్పిడి నాగేశ్వరరావు, కమిటీ మెంబర్లుగా గంజి కొండలు, పమిడి గోపి, కోరే కోటేశ్వరరావు, చెరుకూరి నాగేశ్వరరావు నియమితులయ్యారు.

ఎస్‌ఐ రాజీవ్ కుమార్ యడ్లపాడుకు బదిలీ

రెంటచింత, జనవరి 16 : రెంటచింతల ఎస్‌ఐగా పని చేసిన శామ్యూల్ రాజీవ్‌కుమార్‌ను యడ్లపాడు మండలానికి బదిలీ చేస్తూ ఎస్పీ రవి శంకర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీపై వెళ్తున్న ఎస్‌ఐ రాజీవ్‌కుమార్‌ను పలువురు సన్మానించారు. వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాగిడి ప్రతాప్‌బాబు, దొడ్డా శ్రీను,తులశ్యానాయక్ తదితరులున్నారు.

లూర్థుమాత ఆలయంలో గుహ ప్రతిష్ఠ

మాచర్ల రూరల్, జనవరి 16 : మండలంలోని రాయవరంలో గల లూర్థుమాత ఆలయంలో చామకూర రాజారెడ్డి తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం గుహను ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ గుహను గుంటూరు మేత్రాసన పీఠాధిపతి డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రత్నబాబు, మోపూరి రాయపరెడ్డి, కొమ్మారెడ్డి రఫేల్‌రెడ్డి, మర్రెడ్డి, కన్నా అనీల్, సాగర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులతో మహిళలకు బహుళ ప్రయోజనాలు : ఎంపీపీ

రెంటచింతల,జనవరి 16 : ముగ్గులతో పది నిమిషాలు కాలక్షేపం చేస్తే మహిళలు వారికి తెలియకుండానే శరీర సౌష్టవాన్ని ఇతర ఆరోగ్య సూత్రాలను పాటించి చక్కటి యోగాసనాలను ఆచరించినట్లే అవుతుందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ అన్నారు. ఉట్లస్తంభాల సెంటర్లో శ్రీరామకృష్ణసేవామండలి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, స్లోసైక్లింగ్, కప్పగంతలు, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, మాజీ సర్పంచ్ పూజల పుష్పవతి, గుండాసత్యవతి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, నాళం పెదబాబు, పల్నాటి శివ, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొగట వీరక్షత్రియ యూత్ జిల్లా అధ్యక్షుడిగా ఎనిగండ్ల

రెంటచింతల,జనవరి 16 : తొగట వీర క్షత్రియ యూత్ జిల్లా అధ్యక్షుడిగా ఎనిగండ్ల బాలసుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా పెదకోట్ల శంకర్‌ను ఎన్నుకున్నారు. వీరికి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నరమాల అరుణ్‌బాబు నియామక పత్రాలను అందచేశారు. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ సంఘ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు.

పేకాట స్థావరంపై దాడి

దుర్గి, జనవరి 16 : మండలంలోని ఆత్మకూరు శివారు పొలాల్లో మంగళవారం పేకాట స్థావరంపై ఎస్‌ఐ ఎస్.కోటయ్య తన సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.31 వేలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

రెంటచింతల, జనవరి 16 : మండలంలోని మంచికల్లు గ్రామంలో జూదమాడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కేవీ నారాయణరెడ్డి చెప్పారు. వారి వద్ద నుంచి రూ.1200లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

శ్రీమావులమ్మ అమ్మవారిని దర్శించుకున్న పిన్నెల్లి సోదరులు



శ్రీమావులమ్మ ఆలయం వద్ద పిన్నెల్లి సోదరులు

మాచర్ల, జనవరి 16 : భీమవరంలో ఉన్న శ్రీమావులమ్మ అమ్మవారిని మంగళవారం ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పెదకొదమగుండ్లలో ముగ్గుల పోటీలు

కారంపూడి, జనవరి 16: మండలంలోని పెదకొదమగుండ్లలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మేడిశెట్టి విజయలక్ష్మి, కర్ణ ప్రసన్న, ఎలిశెట్టి స్వప్న, మేకల పార్వతి, రంగోజి రాజ్యలక్ష్మిలు విజేతలుగా నిలవగా నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుబిలి రామారావు, చప్పు వెంకటేశ్వర్లు, మారాసు శ్రీనివాసరావు, గుబిలి శ్రీనివాసరావు, అల్లు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాములు, సూరే ప్రసన్న రామకృష్ణ, శివలింగయ్య, నాగలింగయ్య, సాంబయ్య, రామకృష్ణ, ప్రసాదరావు, శ్రీనివాసరావు, చిన్ని లక్ష్మి, పువ్వాడ లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కోడిగుడ్లలో పురుగులు



కోడిగుడ్లలో పురుగులు

గురజాలటౌన్, జనవరి 16 : పట్టణంలోని లక్ష్మీనగర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేసిన కోడిగుడ్లలో పురుగులు కనిపిస్తున్నాయి. అంగన్‌వాడీలు సమ్మెలో ఉండడంతో నాలుగు రోజుల క్రితం సచివాలయ అధికారులు వీటిని పంపిణీ చేశారు. అయితే కోడిగుడ్లలో నుంచి పురుగులు రావడంతో పాటు మురిగిన కంపు కొడుతోంది. దీనిపై పట్టణ ప్రజలు విమర్శలకు దిగుతున్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి

నకరికల్లు, జనవరి 16 : సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి అన్నారు. సోమవారం నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పిలుపు మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతగా డాక్టర్ గడ్డం సునీత వ్యవహరించారు. విజేతలకు బహుమతులను కనుమూరి బాజీ చౌదరి, జవ్వాజి మల్లికార్జునరావు, కనుమూరి సాంబశివరావు, నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మాలపాటి మహంకాళిరావు, పోలింగ్ బూత్ ఇన్‌చార్జ్ కిష్టంశెట్టి చిన్న, వట్టికుంట వెంకటప్పయ్య నగదు ప్రోత్సాహకా లను అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను కన్నా లక్ష్మీనారాయణ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో కనుమూరి రాజేంద్ర, మైనీడి శివరామకృష్ణయ్య, ఘంటా జగదీష్ బాబు, మాజీ ఎంపీటీసీ తాడువాయి నారాయణమ్మ, బేరాల గోవింద రాజులు, తాడువాయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న డాక్టర్ సునీత, పక్కన డాక్టర్ బాజీ చౌదరి

స్పోర్ట్స్ కిట్ అందజేత

సత్తెనపల్లి జనవరి 16 : సత్తెనపల్లి మండలంలోని గుడిపూడికి చెందిన లింగిశెట్టి నాగేశ్వరరావు, జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో రెండు గోల్డ్‌మెడల్స్, సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించిన నేపథ్యంలో నాగేశ్వరరావును జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అభినందించి పవర్ లిఫ్టింగ్‌కు అవసరమైన స్పోర్ట్స్ కిట్‌ను అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

18న రక్తదాన శిబిరం

సత్తెనపల్లి, జనవరి 16 : దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఈనెల 18న టీడీపీ ప్రజావేదికలో రక్తదాన శిబిరం జరుగుతుందని టీడీపీ ఎస్సీ సెల్ నేతలు మంగళవారం తెలిపారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్నవారు సత్తెనపల్లిలోని రఘురాం నగర్‌లోని ప్రజావేదికలో బుధవారం సాయంత్రం 5 గంటల లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని లేదా సెల్ 9441445555 నంబరులో పేర్లు నమోదు చేయించుకోవాలని ఎస్సీ సెల్ నేతలు కోరారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం



గోదాదేవి ఉత్సవ మూర్తులు

క్రోసూరు, జనవరి 16 : క్రోసూరులోని పురాతన వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం కన్నుల పం డువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాలతో జరిగిన గోదాదేవి కళ్యాణానికి వందలాది మంది భక్తులు హాజరయ్యారు. క్రోసూరులోని నరసింహ స్వామి దేవాలయంలో కూడా గోదాదేవి అమ్మవారి కల్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతవరంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా దేవి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మండలం లోని దొడ్లేరులో ముగ్గుల పోటీలు నిర్వహించి టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి మొగల్ జాన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అం దజేశారు. దొడ్లేరు రామాలయంలో, 88 తాళ్ళూరు కోదండ రామాల యంలో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. క్రోసూరులో కళ్యాణ మూర్తులైన గోదాదేవి దంపతులను అత్యంత వైభవంగా మేళ తాళా లతో, బాణ సంచా కాల్పులతో వైభవంగా గ్రామంలో ఊరేగించారు.

చెరుకుంపాలెంలో సంక్రాంతి సంబరాలు

అచ్చంపేట, జనవరి 16 : మండలంలోని చెరుకుపాలెం గ్రామంలో చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు లెమన్, స్పూన్, తాడు ఆట, ఘన్ని బ్యాగ్స్ సైకిల్ స్లో, పెద్దలకు మోకు లాగుట, వాలీబాల్, కొబ్బరి కాయ కొట్టుట, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి గ్రామాభివృద్ధి సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన బహుమతులను సర్పంచ్ చింతగుంట్ల అనురాధ, హనుమంతరెడ్డి, ఉప సర్పంచ్ పోట్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సంఘ అధ్యక్షుడు తుమ్మా శౌరిరెడ్డి, చింతగుంట్ల సత్యనారాయణరెడ్డి, కందుల దశరథ రామయ్య, శ్రీరామోజీ సాంబశివరావు, మన్నెం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ముస్సాపురంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

పెదకూరపాడు, జనవరి 16 : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ మండలంలోని ముస్సాపురంలో జరుగుతుందని నిర్వాహ కులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొంటారని ఆయన వివరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు తరలిరావాలని వారు కోరారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867



టీస్టాల్ వద్ద టీ తాగుతున్న కొమ్మాలపాటి శ్రీధర్, ఆయన కుమారుడు సాయి సుధాకర్, మౌలాలి తదితరులు

పెదకూరపాడులో కొమ్మాలపాటి పర్యటన

పెదకూరపాడు, జనవరి 16 : పెదకూరపాడులో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో పలు వీధుల్లో పర్యటించారు. పలు దుకాణదారులు, హోటళ్ళ నిర్వాహకులతో ముచ్చటించారు. హోటళ్ళల్లో, టీ స్టాల్ వద్ద కుమారుడు, టీడీపీ నియోజకవర్గ యువ నాయకుడు కొమ్మాలపాటి సాయి సుధాకర్‌తో కలసి అల్పాహారం తిని టీ తాగుతూ స్నేహితులు, యువకులతో సందడి చేశారు. వృద్ధులు, మహిళలు ఎంతో ఆప్యాయంగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను పలుకరించారు. ఆయన వెంట పార్టీ నేతలు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, టీడీపీ మండల నేతలు వడ్లమూడి అప్పారావు, పమిడిపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మిలటరీ మౌలాలి, వడ్లమూడి కిషోర్, షేక్ ముంతాజ్, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ అజ్మల్లా, షేక్ కరిముల్లా, షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

మన్నెం సేవలు అభినందనీయం : జీవీ



అన్నా క్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

సత్తెనపల్లి, జనవరి 16 : పట్టణంలో ఐదు వందల రోజులుగా అన్నా క్యాంటీన్‌ను నిర్వహిస్తూ రెండు లక్షల మంది పేదలకు అన్నదానం చేసిన టీడీపీ నేత మన్నెం శివ నాగమల్లేశ్వరరావు సేవలు అభినందనీయ మని టీడీపీ జిల్లా అధ్యక్షు డు జీవీ ఆంజనేయులు అన్నారు. మన్నెం శివ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి 500 రోజులు అయిన సందర్భంగా మంగళవారం జీవీ ఆంజనేయులు, టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణలు కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్‌లను మూసి వేయించి పేదలకు అన్నం దూరం చేసిం దన్నారు. రాష్ట్రంలో జనసేన, టీడీపీ ప్రభుత్వం 167 సీట్లు గెలుచుకొని అధికారం చేపట్టి సుపరిపాలన అంది స్తుందన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నా క్యాంటీన్‌లను మూసి వేయించి పేదల నోటి వద్ద కూడు తీసి వేశారన్నారు. ప్రశ్నించే వారిపై సీబీసీఐడీ ద్వారా తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. టీడీపీ నేత మన్నెం శివ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే అన్నా క్యాంటీన్‌ను ఐదు వందల రోజులు గా నిర్వహించగలిగానన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు పలువురికి ఉచితంగా హెల్మెట్‌లు అందించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావును ఘనంగా సన్మానించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డుండి రాకేష్, టీడీపీ నేతలు చౌట శ్రీని వాసరావు, కటకం రామకృష్ణ, బత్తుల నాగేశ్వరరావు, అళ్ళ అమరేశ్వరరావు, డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, ఎలినేడి లక్ష్మీతులసీ, రావిపాటి మధుబాబు, బోడెంపూడి రాజేశ్వరి, ఆతుకూరి నాగేశ్వరరావు, వక్కంటి అజయ్, మండడి ఖాళీ ప్రసాదు, కొత్త సుధీర్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

యర్రం గృహంలో అసమ్మతి నేతల భేటీ



యర్రం వెంకటేశ్వరరెడ్డి గృహంలో సమావేశమైన వైసీపీ అసమ్మతి నేతలు

సత్తెనపల్లి, జనవరి 16 : కొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ వైసీపీ నేతలు స్థానిక నినాదాన్ని తెరపైకి తీసుకురావటంతో మంత్రి అంబటికి, వారి అనుచరులకు మింగుడు పడటం లేదు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి గృహంలో వైసీపీ అసమ్మతి నేతలు చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ జీ.నాగ భూషణ్‌రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. అంబ టి రాంబాబు మాకు వద్దు అనే విషయంపై చర్చించారు. అంబటి రాంబాబుకు గాని, కొత్త వారికి గాని సత్తెనపల్లి టిక్కెట్ ఇవ్వవద్దని, స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, వైసీపీ నేత చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి అంబటి వ్యతిరేకులతో ఆదివారం రాత్రి సమావేశం నిర్వహించి స్థానిక నినాదాన్ని తెరపైకి తీసుకు వచ్చారు. అనంతరం అసమ్మతి నేతలంతా అంబటికి వ్యతిరేకంగా సమావేశానికి హాజరవుతూ వస్తున్నారు.

కోటనెమలిపురి గ్రామంలో...

రాజుపాలెం, జనవరి 16 : జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వద్దని, పార్టీ ముద్దని వైసీపీ నాయకులు అన్నారు. మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో మంత్రి అంబటి రాంబాబును వ్యతిరేకిస్తున్న వారు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి అంబటి రాంబాబు మాకు వద్దని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, వైసీపీ నాయకులు అవసరం లేని మంత్రి అంబటి రాంబాబు ఇక్కడ పోటీ చేయటానికి తాము ఒప్పుకోమని చెప్పారు. మమల్ని కాదని సీటు ఇస్తే ఓడిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో అంబటి రాంబాబుకు కాకుండా ఎవరికి సీటు ఇచ్చిన తాము సహకరిస్తామన్నారు. ఈ సమావేశంలో వెన్నా వెంకట రెడ్డి, వెన్నా సుబ్బారెడ్డి, వుడుముల వీరాంజినేయులు, ఎంపీటీసీ దేవిరెడ్డి రమణరెడ్డి, మాజీ సర్పంచ్ యారం చిన్నపరెడ్డి, తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

అచ్చంపేట, జనవరి 16 : అచ్చంపేటలో స్నేహ హస్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈపూ రు గ్రామానికి చెందిన విద్యా ర్థిని కన్నెదార నీలవేణికి ప్రముఖ సంఘ సేవకురాలు మామి ళ్ళపల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా రూ.40 వేలు విలువైన ల్యాప్‌టాప్‌ను మంగళవారం అందజేశారు. స్నేహ హస్తాల కో-ఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సంక్రాంతి సంబరాలు

దుర్గి, జనవరి 16 : మండలంలోని ఆత్మకూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన సోమ, మంగళవారాల్లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, పెద్దలకు కోలాటం, కబడ్డీ, మహిళలకు ముగ్గుల పోటీలు జరిపారు. జన విజ్ఞాన వేదిక సభ్యుడు కేలం ఆదినారాయణ మాట్లాడుతూ పదిహేనేళ్లుగా గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేలం మంగయ్య, సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ బ్రుంగా లింగయ్య, చవ్వా రాయపరెడ్డి, కేలం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మకరజ్యోతి దర్శనం

అమరావతి, జనవరి 16 : మకర సంక్రాతి పర్వదినం పురస్క రించుకుని సోమవారం సాయంత్రం స్థానిక గీతామందిరం, ధరణి కోటలోని వినాయక దేవస్థాన ప్రాంగణంలో కర్పూరం వెలిగించి మకర జ్యోతి దర్శనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని జ్యోతి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.



216 జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన బరుల్లో తలపడుతున్న కోడిపుంజులు



స్టెప్పులేస్తున్న కలెక్టర్ శివశంకర్

సందడిగా సంక్రాంతి

- ఊరూరా పండుగ వేడుకలు
- క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆలయాల్లో స్వామివార్లకు పూజలు
- నేడు తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు

నరసరావుపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాలు జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు వేడుకగా జరిగాయి. ఆదివారం భోగి మొదలు మంగళవారం కనుమ పండుగ వారకు పల్లెలు, పట్టణాలు పండుగశోభతో కళకళలాడాయి. భోగిమంటలు వేసుకోవడం, పిండివంటలు చేసుకోవడం, పిల్లలకు భోగిపండ్లు పోయడం, బొమ్మల కొలువులతో పలువురు ఉత్సాహంగా పండుగ చేసుకున్నారు. ఉపాధి, ఉద్యోగ, వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ వేళ స్వస్థలాలకు తరలివచ్చారు. స్వగ్రామాలకు వచ్చిన వారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఆత్మీయ పలకరింపులకు పల్లెలు వేదికగా మారిపోయాయి. వివిధ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ యువత ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సంప్రదాయంగా ఎడ్ల పందాలు, వివిధ ఆటల పోటీలతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలతో కొత్త కళను సంతరించుకున్నాయి. ఆయా గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అలంకారాలు జరిగాయి. కొన్ని గ్రామాల్లో గ్రామదేవతలకు గ్రామోత్సవాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చిన వారు బుధవారం తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయప్పస్వామి దేవాలయాల్లో సోమవారం రాత్రి మకర జ్యోతిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి ఆభరణాల ఊరేగింపు నిర్వహించారు. పడిపూజ ఘనంగా జరిపారు. మంగళవారం కనుమ పండుగ సందర్భంగా రైతులు పశువులను అలంకరించి పూజలు చేశారు. ఆలయాల్లో గోపూజలు ఘనంగా జరిగాయి.



పాటలు పాడుతున్న సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ

డాన్స్ చేసి అలరించిన కలెక్టర్

నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో కలెక్టర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. సోమవారం జరిగిన సంగీత కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. తొలుత జిల్లా ఖ్యాతిని తెలియజేస్తూ ప్రదర్శించిన లేజర్ షో అందరిని సంభ్రమాశ్చార్యాలకు గురిచేసింది. కలెక్టర్ శివశంకర్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, రాజా ది గ్రేట్ సినిమాల్లోని పాటలకు డాన్స్ చేసి అలరించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి గోపూజ చేశారు. నరసరావుపేట మండలం దొండపాడు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు జరిగాయి.

కాదన్నా.. కోఢీ

- తీరంలో యథేచ్ఛగా పందాలు
- బరుల వద్ద ఎల్ఈడీ, ఫ్లడ్‌లైట్లు రూ.కోట్లలో చేతులు మారిన నగదు
- పేకాట, గుండాట, మద్యం అమ్మకాలు
- పోలీసుల ప్రేక్షక పాత్ర
- జాతీయ రహదారిపై పార్కింగ్.. చోదకుల ఆగ్రహం
- జూదరులను ఉత్సాహపరిచేందుకు రికార్డింగ్ డాన్సులు
- ఎంపీ మోపిదేవి.. మంత్రి నాగార్జున ఇతర నేతలు వీక్షణ
- ముస్సాపురంలో ఓ మహిళా నేత ఆధ్వర్యంలో బరి.. భారీగా పందాలు

పోలీసులు కాదన్నా.. కోళ్లు కత్తులు దూశాయి. కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించినా.. నిర్వాహకులు బరితెగించారు. రూ.కోట్లు చేతులు మారాయి. కోడి పందాల నిర్వహణలో వైసీపీ నేతలు పంతం నెగ్గించుకున్నారు. ఆదివారం పలు చోట్ల వైసీపీ ద్వితీయ శ్రేణి నేతల కనుసన్నల్లో ప్రారంభమైన పందాలు మంగళవారం వరకు యథేచ్ఛగా సాగాయి. బరుల నిర్వాహకులుగా మారిన వైసీపీ ద్వితీయశ్రేణి నేతలకు కాసుల వర్షం కురిపించాయి. పందాలు వేసేందుకు, చూసేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు అటు కృష్ణా, ఇటు ప్రకాశం జిల్లావాసులే కాకుండా తెలంగాణ ప్రాంతం నుంచి కూడా పెద్దసంఖ్యలో జనం తరలివచ్చారు. ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి కోళ్ల కొట్లటలను ప్రదర్శించగా, ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో రాత్రిళ్లు కూడా పందాలు జోరుగా సాగా యి. గుండాట, పేకాట, మట్కాలాంటి ఇతర జూద క్రీడలు అడ్డే లేకుండా జరిగాయి. పండుగ ముందు హడావిడి చేసిన పోలీసులు మూడు రోజుల పాటు ప్రేక్షకపాత్రకే పరిమితమ య్యారు. కొన్నిచోట్ల పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే బరులు ఏర్పాటు చేసి పందాలు వేసినా అటువైపు పోలీసులు కన్నెత్తి చూడలేదు.



కొల్లూరు : పెసర్లంకలో..



పెదకూరపాడు : ముస్సాపురంలో కోడి పందాల బరి

రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు, వేమూరు, జనవరి 16: సంక్రాంతి సంప్రదాయ ముసుగులో మూడు రోజులు యథేచ్ఛగా కోడిపందాలు జరిగాయి. ఆదివారం భోగితో ప్రారంభమైన కోడి పందాలు సంక్రాంతి, కనుమ రోజున తారస్థాయికి చేరాయి. కోడి పందాలను నిరోధించాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో మూడు రోజులు కూడా పత్తాలేకుండా పోయారు. కోడి పందాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన యంత్రాంగం పందాల బెట్టింగ్‌లను నిరోధించటంలో విఫలమైంది. సంక్రాంతి సందర్భంగా పెద్దసంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు రావడంతో కోడిపందాలు కోలాహలంగా జరిగాయి. బరుల వద్దకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జనసందోహం మధ్య కోడిపందాలు జోరుగా సాగాయి. బరుల వద్దే ఏర్పాటు చేసిన రింగాట, గుండాట, నెంబర్లాటల్లో కూడా భారీ స్థాయిలో పందాలు జరిగాయి. యువత ఎక్కువగా ఈ పందాల్లో పాల్గొని పందాలు కాశారు. నిర్వాహకులకు అన్ని కేసుల మద్యం ఎక్కడ నుంచి వచ్చాయో అంతు బట్టడం లేదని మందుబాబులే అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వేమూరు మండలం వరహాపురం గ్రామంలో మంగళవారం జోరుగా కోడిపందాలు జరిగాయి. ఇక పల్నాడు జిల్లా పెదకూ రపాడు మండలం ముస్సాపురంలో కూడా కోడి పందాలు యథేచ్ఛగా సాగాయి. అధికార పార్టీకి చెందిన షాడో సర్పంచ్ అయిన ఓ మహిళా నేత బరి దగ్గర ఉండి మరీ పందాలను చేపట్టారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు మండలాల నుంచి జూదరులు ఇక్కడకు కోళ్లతో తరలి వచ్చారు. ఎప్పటిలాగే పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. దీంతో యథేచ్ఛగా కోడిపందాలతో పాటు గుండాట నిర్వహించారు.

పేకాటకు ప్రవేశ రుసుం.. రూ.10 వేలు

నిజాంపట్నం, 216 జాతీయ రహదారి సమీపంలోని బరుల వద్ద కోతముక్క, లోనబయట ఆటల కోసం గుడారాలతో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి ఇతరులు అటు రాకుండా చేశారు. అంతేగాకుండా లోపలివారు బయటకు కనపడకుండా ఏర్పాట్లు చేశారు. ఇక ఇందులో ప్రవేశానికి రూ.10 వేలు వసూలు చేశారు. ఆ మొత్తం కట్టిన వారికే లోపలకు ప్రవేశ అనుమతి ఉండేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇందులో హైటెక్ క్లబ్‌లలో ఉండే వసతులను ఏర్పాటు చేశారని సమాచారం. ప్రత్యేకంగా టేబుల్స్ వేసి భారీ స్థాయిలో పేకాట నిర్వహించారు.

నిజాంపట్నంలో 17కిపైగా బరులు

నిజాంపట్నం, 216 జాతీయ రహదారి పక్కనే బరులు ఏర్పాటు చేసి మరీ కోడిపందాలు, పేకాట, కోతముక్కాట, నెంబర్లాట నిర్వహించారు. సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగ సందర్భంగా రెండు ప్రాంతాల్లోని 17కిపైగా వేసిన బరుల్లో కోడిపందాలు జరిగాయి. పోలీస్‌స్టేషన్, తహసీల్దారు కార్యాలయానికి సమీపంలోనే కోడిపందాలను వేసినా పోలీసులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. మూడు రోజుల్లో సుమారు రూ.60-70 కోట్లు బెట్టింగ్‌లు జరిగి ఉంటాయని నిర్వాహకులు అంచనా వేశారు. వీఐపీ బరిలో రూ.లక్ష నుంచి రూ.5 లక్షల పందాలు సాగాయి. రూ.10వేల నుంచి రూ.50 వేల వరకు 5 బరుల్లో బెట్టింగ్‌లు నిర్వహించగా, రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు, రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు 8 బరుల్లో పందాలు జరిగాయి. సోమవారం నిజాంపట్నంలో పందాలను రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు వీక్షించారు. నిజాంపట్నం వద్ద బరి వద్ద వీక్షకులను, జూదరులను ఉత్సాహపరిచేందుకు మంగళవారం నెల్లూరు, విజయవాడల నుంచి 15 మంది తీసుకువచ్చి రికార్డింగ్ డాన్సులను వేయించారు. వీరి నృత్యాలకు మద్యం మత్తులోని జూదరులు ఎ చిందులు వేశారు. 216 జాతీయ రహదారిపైనే ద్విచక్రవాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. దీంతో హైవేపై రాకపోకలకు అంత రాయం కలిగింది. దీంతో వాహన చోదకులు పార్కింగ్ ప్రాంతం లో ఉన్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బరుల వద్దే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. బీర్లతో పాటు అన్ని బ్రాండ్ల మద్యం ఇక్కడ లభించును అని ప్రత్యేక బోర్డులను ఏర్పా టు చేసి నిర్వాహకులు అమ్మకాలు చేపట్టారు. బ్రాండ్‌ను బట్టి క్వార్టర్‌కు రూ.100 నుంచి రూ.150 వరకు, ఫుల్ బాటిల్‌కు రూ.300లకుపైనే అధికంగా వసూలు చేశారు. అయినా అటువైపు సెబ్ అధికారులు రాలేదు.

మంత్రి మేరుగ, మోపిదేవి సమక్షంలో..

కొల్లూరులో మూడు రోజుల పాటు సాగిన పందాల్లో వరుసగా ఒకే రోజు నాలుగు పందాలు గెలిచిన వారికి నిర్వాహకులు రోజుకో బుల్లెట్‌ను ప్రత్యేక బహుమతిగా అందజేశారు. చిన్నారులు సైతం తమ తల్లిదండ్రులతో పాటు పందెం పుంజులు తీసుకువచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కొక్క పందెం రూ.10 వేలు నుంచి రూ.5 లక్షల వరకు సాగాయి. మంగళవారం మధ్యాహ్నం మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున కోడి పందాల బరి వద్దకు వచ్చి కొంతసేపు పందాలను తిలకించారు. భట్టిప్రోలు మండలంలోని ఓలేరు వద్ద జాతీయ రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన బరుల వద్దకు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలతో పాటు విశాఖ, రాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి జూదరులు తరలివచ్చారు. ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో పందాలు సాగాయి. మద్యం దుకాణం ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించారు. మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావులతో పాటుగా మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఓలేరులో జరుగుతున్న కోడిపందాలను తిలకించేందుకు విచ్చేశారు.



ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో కోత ముక్క



నెంబర్లాట



నిజాంపట్నంలో బరి వద్ద మద్యం విక్రయాల స్టాల్



బరిలో ప్రత్యేక బహుమతిగా ఉంచిన బుల్లెట్ వాహనం



పందెం కొట్టి.. కోడిని చేత బట్టి

రైతు కంట్లో కారం



మిర్చి ధర డమాల్

- క్వింటాల్ రూ.14 వేలు దిగువకు
- పెరిగిన పెట్టుబడి.. తగ్గిన దిగుబడి
- కారణాలు లేకుండానే తగ్గించిన వ్యాపారులు
- ఇప్పుడు విక్రయిస్తే ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం

గుంటూరు సిటీ, జనవరి 16: తుఫాను.. తెగుళ్లు.. పడిపోయిన ధరలు.. మిర్చి రైతుల కంట్లో కారం కొట్టాయి. తుఫాన్ ప్రభావంతో దిగుబడులు తగ్గిపోయాయి. వర్షాభావం, తెగుళ్లతో పెట్టుబడి వ్యయం పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో మిర్చి ధర పాతాళానికి పడిపోయింది. కారణాలు లేకుండానే వ్యాపారులు ధరలు పూర్తిగా తగ్గించేశారు. సీజన్ ఆరంభంలో తాలు కాయలే (తెల్ల కాయలు) క్వింటా రూ.13 వేల వరకు పలికింది. మంచి కాయలు క్వింటా రూ.17 వేల వరకు పలికాయి. ఇప్పుడు మంచి కాయలు ఆర్మూరు రకం క్వింటా రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు కొంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఆర్మూరు రకాన్నే సాగు చేశారు. ఈ రకం తాలుకాయలు క్వింటా రూ.7 వేల వరకు పలుకుతోంది. తేజ రకం కూడా రూ.18 వేలు మాత్రమే. రైతు చేతికి పంట వచ్చే సమయానికి ధర పతనం కావటం రైతులకు కన్నీరు తెప్పిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మిర్చి ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రస్తుతం ఉన్న ధరకు పంటను విక్రయిస్తే పెట్టుబడులు కూడా రాకపోగా ఎకరాకు రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. గుంటూరు యార్డు దాకా తీసుకు వచ్చినా ఆశించిన స్థాయిలో ధర పలకక పోవడంతో ఊర్లలోనే వచ్చిందే చాలనుకుని అమ్మేసుకుంటున్నారు. మిర్చి రైతు కంట కన్నీరు కారుతున్నా మద్దతు ధర కల్పించే విషయంలో ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉండడం విమర్శలకు తావిస్తోంది.

తుఫాను.. తెగుళ్లు

గత ఏడాది మిర్చికి మంచి ధర పలికింది. ఈ ఏడాది కూడా ధర అంతే ఉంటుందన్న ఆశతో ఎక్కువ మంది రైతులు మిర్చి సాగుకు మొగ్గు చూపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఈ సారి చెప్పుకోదగ్గ స్థాయిలో మిర్చి సాగుచేశారు. అత్యధిక స్థాయిలో పల్నాడు జిల్లాలో 57,585 హెక్టార్లలో మిర్చి సాగుచేశారు. అయితే తుఫాను తాకిడికి గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మిర్చి పంట బాగా దెబ్బతింది. పల్నాడులో మాత్రం తుఫాను తాకిడి ఉన్నప్పటికీ పంటకు చెప్పుకోదగ్గ నష్టం జరగలేదు. కానీ కొత్త కొత్త తెగుళ్లు ఆశించాయి. తెగుళ్ల ప్రభావం దిగుబడిని పూర్తిగా తగ్గించేసింది. ఎప్పుడూ ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే పొలాలు ఇప్పుడు 20 క్వింటాళ్లకే పరిమితమయ్యాయి. తెగుళ్ల ప్రభావంతో పెట్టుబడి భారీగా పెరిగింది. కోత కూలీ కాకుండానే ఒక్కో ఎకరానికి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు చెబుతున్నారు.

భారంగా మారిన కోత కూలి

పంటకు సరైన మద్దతు ధర లేక దిగాలు ఉన్న రైతును కోత కూలి మరింత కుంగదీస్తోంది. ప్రస్తుతం కోత కూలి కింద రోజుకు ఒక్కొక్కరికి రూ.500 వరకు చెల్లిస్తున్నారు. క్వింటా మిర్చి కోసినందుకు కూలి కింద రూ.5000 వరకు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. తేజ రకం మిర్చిని సాగుచేసిన వారికి సన్న కాయలు కావడంతో కోత కూలి ఎక్కువగా ఉంటుంది.

తాలు కాయలే అధికం

తుఫాను తర్వాత పల్నాడు జిల్లాలో మిర్చి రైతు లకు కొత్త అనుభవం ఎదురైంది. ఒకే చేలో ఒకే విత్తనం నాటినా కొన్ని చోట్ల తాలు కాయలు ఎక్కువగా కనపడుతున్నాయి. పక్క పక్క పొలంలోనే ఇటువంటి మార్పు కనపడుతోంది. తాలు కాయలు ఎక్కువ అయితే రైతు మరింత నష్ట పోవాల్సిందే. ఒక ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే అందులో 5 క్వింటాళ్ల వరకు తాలుకాయలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

అప్పుడు అమ్ముకోక.. ఇప్పుడు అమ్ముకోలేక..

మంచి ధర వస్తుందన్న ఆశతో కొందరు రైతులు మిర్చిని శీతల గిడ్డంగిల్లో ఉంచారు. సీజన్ ఆరంభంలో తేజ కాయలు క్వింటా రూ.25 వేల వరకు వెళ్ళింది. పంట దిగుబడి తక్కువగా వస్తున్నందున ధర ఇంకా పెరుగుతుందన్న అంచనా తో అప్పుడు చాలామంది అమ్ముకోలేదు. ఇప్పుడు అదే తక్కువ పడుతుండటంతో దిక్కుతోచని పరిస్థితిలో మిర్చి రైతులున్నారు.

వైసీపీ దాడి

వినుకొండలో ఉద్రిక్తత

- పోలీసులు దగ్గరుండి ఉసిగొల్పారన్న జీవీ
- బలగాలతో ఆస్పత్రి వద్ద పోలీసుల పహారా

వినుకొండటౌన్, జనవరి 16: పాతకక్షల నేపథ్యంలో పథకం ప్రకారం వైసీపీ నాయకులు కాపుకాసి టీడీపీ నాయకులపై మంగళవారం దాడి చేశారు. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు.. ఆరు నెలల క్రితం నరసరావుపేట వరవకట్టకు చెందిన టీడీపీ నాయకుడు ఇమ్రాన్‌ఖాన్‌కు వినుకొండకు చెందిన వైసీపీ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు కేసులు నమోదు చేసుకున్న నేపథ్యంలో మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను రాజీ చర్చలకు వినుకొండకు పిలిచారు. ఈ క్రమంలో వైసీపీకి చెందిన బొల్లా అనుచరుడు పీఎస్‌ఖాన్ తన వర్గీయులతో కలిసి ఇమ్రాన్‌ఖాన్‌పై దాడి చేశారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీమ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, అక్బర్‌బాషా, ఆలీ, కరిముల్లా, బాజీ తదితరులు సంఘటనా స్థలికి చేరుకుని గాయపడిన ఇమ్రాన్‌ను వైద్యశాలకు తరలించేందుకు యత్నించారు. ఈ సమయంలో అక్కడ కాపుకాసిన వైసీపీ వర్గీయులు, షమీమ్, ఆయూబ్‌ఖాన్‌లే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. దీంతో షమీమ్, అక్బర్‌బాషాలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.





గాయాలతో టీడీపీ నాయకుడు అక్బర్‌బాషా ,చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీమ్



ఆస్పత్రి వద్ద పోలీసుల బందోబస్తు

వైసీపీ నాయకుల దాడి తెలిసి పట్టణంలోని ముస్లింలు పెద్దసంఖ్యలో ఆస్పత్రి వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. బొల్లా బ్రహ్మనాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్పీ ఆదేశాలతో ఆస్పత్రి వద్దకు నరసరావుపేట డీఎస్పీ మహేష్ వివిధ పోలీస్‌స్టేషన్ల పోలీసులతో చేరుకున్నారు. ఆస్పత్రి వద్ద ఆందోళనకారులతో డీఎస్పీ చర్చలు జరిపారు. ఫిర్యాదు చేస్తే సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ముస్లింలు ఆందోళన విరమించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఆస్పత్రి వద్ద పహారా కాశారు.

బొల్లా దాడి చేయించారు : ఆయూబ్‌ఖాన్

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తమపై దాడి చేయించారని అయూబ్‌ఖాన్ ఆరోపించారు. గంజాయి మత్తులోని యువకులు తాము చెప్పేది వినకుండా కర్రలతో, రాళ్లతో దాడి చేశారన్నారు. టీడీపీ వారిని చెదరగొట్టిన పోలీసులు వైసీపీ వారిని ఉసిగొల్పడంతోనే తీవ్రస్థాయిలో దాడి జరిగిందన్నారు.

దాడిని ఖండించిన జీవీ

వైసీపీ వర్గీయుల దాడిని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఖండించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బొల్లా భయాందోళనను సృష్టించేందుకు దాడులకు తెగబడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బొల్లాకు బుద్ధి చెబుతారని తెలిపారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న జీవీ ఆంజనేయులు, ముస్లింలు